https://trinetnews.com/

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

98497 67747 | 9494184136

7 PM TO 10 PM

సంపుటి: 01 / సంచిక:21 / పేజీలు :02 / వేల:2/రూ / ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు / ఆదివారం, సెప్టెంబర్ 06,2026



### కాళేశ్వరం మీద లక్షలాది మందితో

# కేసీఆర్ ఉద్యమం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6

కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు. ఈ ప్రభుత్వం అన్ని వర్గాలను కూడా మోసం చేసిందన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులను, మహిళలను, మహిళలను, గిరిజనులను, బలహీనవర్గాలను కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహాన్ని తలపెట్టింది. ఈ శాసనసభ సమావేశాలు కనీసం నెల రోజులు నడపాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన బీఏసీ సమావేశంలో డిమాండ్ చేయాలని కూడా ఈ రోజు నిర్ణయించడం జరిగింది. ఏయే అంశాల మీద మాట్లాడాలనే దానిపై బీఆర్ఎస్ శాసనసభ్యులు, మండలి సభ్యులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు .ముఖ్యంగా కాళేశ్వరం జలాల విషయంలో అవకాశం ఉన్నా కూడా కాళేశ్వరం జలాలు ఎత్తకుండా ఈ రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహం మీద గట్టిగా నిలదీయాలని నిర్ణయించామన్నారు హరీశ్ రావు. అదే విధంగా పాలమూరు ఎత్తివేతల పథకం కేసీఆర్ దాదాపు 80 శాతం పని పూర్తి చేస్తే.. థర్డ్ ప్యాకేజీలో చిన్న పని పూర్తి చేస్తే..దాదాపు 50-60 టీఎంసీల రిజర్వాయర్లను నింపుకునే అవకాశముంది. కానీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు జరుపకపోవడం వల్ల ఈ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కూడా శాసనసభలో నిలదీయాలని నిర్ణయించుకోవడం జరిగిందని హరీశ్ రావు వెల్లడించారు.

**పిల్లల చదువులు ఆగమైపోతున్నయి.**

నిషేధిత జాబితాలో ప్రజల ఆస్తులను, వ్యవసాయ భూములను పెట్టి ఈ రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంది కనుక ఈ 22ఏ అంశం మీద ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలనుకున్నాం. అదే విధంగా కరెంట్ కోతలు, రైతు బంధు, రుణమాఫీ, పాలిటెక్నిక్ విద్యార్థుల విషయంలో తెచ్చిన జీవో 97 రద్దు చేయాలని, రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితుల మీద, సింగరేణి కుంభకోణాల మీద, ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే పీఆర్సీ, డీఏలు చెల్లించాలని, ఈహెచ్ఎస్ విధానంలో ఫెయిల్యూర్‌పై గట్టిగా ప్రశ్నించాలని నిర్ణయించాం. ముఖ్యంగా రాష్ట్రంలో 30 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం వల్ల పిల్లల చదువులు ఆగమైపోతున్నయి.. పిల్లల భవిష్యత్ ఉద్యోగావకాశాలు దెబ్బతింటున్నాయి. కాబట్టి ఫీజు రీయింబర్స్ మెంట్ మీద ఈ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని.

**అసెంబ్లీ స్తంభింపజేసైనా..**

శాసనసభ స్తంభింపజేసైనా విద్యార్థులకు న్యాయం జరిగేదాకా గట్టిగా ప్రశ్నించాలని డిసైడ్ చేశామన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలుముగిసిన తర్వాత రాబోయే రోజుల్లో కేసీఆర్ కాళేశ్వరం నీళ్ల ఎత్తిపోతల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ లక్షలాది మందితో కేసీఆరే స్వయంగా పాలమూరు ఎత్తిపోతల పథకంపై ప్రత్యక్ష పోరాటానికి దిగాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల మీద, ఇటు కాళేశ్వరం మీద ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి, ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న తీరుకు రైతాంగానికి నష్టం చేస్తున్న తీరుకు నిరసనగా కేసీఆర్ 2 ప్రాజెక్టుల మీద ప్రత్యక్ష పోరాటానికి తానే నాయకత్వం వహిస్తానని లక్షలాది మందితో పెద్ద ఎత్తున కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ఈ రోజు సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

### 2040 వరకు తెలంగాణలో

# కాంగ్రెస్‌దే అధికారం

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన మధ్య తేడాపై చర్చకు సిద్ధమన్న మహేశ్ గౌడ్
- కేటీఆర్ సోషల్ మీడియాలో క్షణికానందం పొందుతున్నారని ఎద్దేవా
- తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క వాడిపోయిందని వ్యాఖ్య



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6

తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తాము పోరాటాలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలంటూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధర్నాలో మాట్లాడిన ఆయన, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గానికి మధ్య తేడాపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ఎస్ నాయకులకు ఆ సవాల్‌ను స్వీకరించే ధైర్యం ఉందా? అని నిలదీశారు. గతంలో కేసీఆర్ చేసిన కొండంత అప్పులను మోస్తూనే తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. కేటీఆర్ కేవలం సోషల్ మీడియాకే పరిమితమై క్షణికానందం పొందుతున్నారని, ఆయన చదువుకున్నప్పటికీ సంస్కారం లేని రీతిలో ప్రవర్తిస్తున్నారని మహేశ్ గౌడ్ దుయ్యబట్టారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ గద్దర్, అందెశ్రీ, పూలే, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులను గౌరవించిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడి రాజకీయ ప్రయోజనాల కోసం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడటంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ చేతకాకపోతే రాజీనామా చేసి తప్పుకోవాలని హితవు పలికారు. రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు ఏలే శక్తి కాంగ్రెస్‌కు ఉందని, తెలంగాణలో 2040 వరకు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని తేల్చిచెప్పారు. తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క ఇప్పటికే వాడిపోయిందని, బీజేపీ అనే మొక్క అసలు మొలకెత్తనే మొలకెత్తదని ఆయన ఎద్దేవా చేశారు.

### కాంగ్రెస్ మాట విని తప్పుడు కేసులు పెడితే వదిలే ప్రసక్తే లేదు..

# వడ్డీతో సహా చెల్లిస్తాం

### : పోలీసులకు పువ్వాడ వార్నింగ్

- బీఆర్ఎస్ పాలనలో పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించారన్న పువ్వాడ
- కాంగ్రెస్ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్న అధికారుల జాబితా తమ వద్ద ఉందని వెల్లడి
- బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిక

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6

అధికార కాంగ్రెస్ నేతల ఒత్తిళ్లకు లొంగిపోయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోబోమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ కుమార్ పోలీసు యంత్రాంగాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ హయాంలో 'ఫ్రెండ్లీ పోలీసింగ్'తో పారదర్శకంగా విధులు నిర్వహించిన వ్యవస్థను, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయాల కోసం హింసను ప్రోత్సహించేలా వాడుకుంటోందని తీవ్రంగా ధ్వజమెత్తారు.తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసిన పువ్వాడ... అధికార పార్టీ నేతల సైగలకు అనుగుణంగా తప్పుడు పనులు చేస్తున్న పోలీసు అధికారుల జాబితా తమ దగ్గర సిద్ధంగా ఉందన్నారు. చట్టాన్ని పక్కనపెట్టి బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తున్న ప్రతీ ఒక్కరికీ భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తామని ఘాటుగా హెచ్చరించారు. పోలీసులు ఇకనైనా ఏకపక్ష వైఖరిని విడనాడి, నిష్పాక్షికంగా చట్టపరిధిలో పనిచేయాలని సూచించారు.



### రాజమండ్రిలో కుండపోత..

# రోడ్లన్నీ జలమయం

- రాజమండ్రిలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం
- ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వాన
- లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారులు జలమయం
- డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6



రాజమండ్రిలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. సుమారు గంటపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి నగరంలోని ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.ఆదివారం సాయంత్రం వేళ ఒక్కసారిగా వాతావరణం మారిపోయి భారీ వర్షం ముంచెత్తింది. పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో వర్షపు నీరు రోడ్లపైనే భారీగా నిలిచిపోయింది. దీంతో రోడ్లు చెరువులను తలపించాయి. ఫలితంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ముఖ్యంగా దానవాయిపేట, ఆవారోడ్డు, ప్రకాశ్ నగర్ సహా పలు ప్రధాన కూడళ్లలో నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సాయంత్రం పనుల మీద బయటకు వెళ్లినవారు, ఇళ్లకు తిరిగి వెళ్లేవారు అకస్మాత్తుగా కురిసిన వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతిసారీ చిన్నపాటి వర్షానికే నగరం ఇలా జలదిగ్బంధంలో చిక్కుకోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం కారణంగానే ఈ దుస్థితి తలెత్తుతోందని వారు ఆరోపిస్తున్నారు.

## నిరుద్యోగులను నట్టేట ముంచి..

### తన ఇంట్లో మూడు పదవులు దక్కించుకున్నారు..

# మంత్రి వివేక్‌పై బాల్క సుమన్ ఫైర్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6

కాంగ్రెస్ 1000 రోజుల పాలన మొత్తం దగా, వైఫల్యాలు, అన్ని వర్గాల విధ్వంసమే అని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ?క్యాతనపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మిర్యాల రాజిరెడ్డి, నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం ?ఈ 33 నెలల పాలనలో కొత్తగా ఒక్క ప్రాజెక్ట్ కట్టలేదని బాల్క సుమన్ అన్నారు. కనీసం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని.. కానీ రాష్ట్రంపై ?4 లక్షల కోట్ల పైచిలుకు అప్పుల భారం మోపారని విమర్శించారు. ?బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల నిధులతో చెన్నూర్ దూసుకుపోయిందన్నారు. మందమర్రి, రామకృష్ణాపూర్‌లలో 9 విడతల్లో వేలాది మంది పేదలకు ఇండ్ల పట్టాలు పంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ?గత ప్రభుత్వ హయాంలో మంజూరైన చెన్నూర్ రెవెన్యూ డివిజన్‌ను, పారిపెల్లి, అస్నాద్ నూతన మండలాల జీవోలను రాజకీయ కక్షతో మంత్రి కావాలనే అడ్డుకున్నారని బాల్క సుమన్ అన్నారు. ఎన్నికల్లో చెన్నూర్ యువతకు 45,000 ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మంత్రి వివేక్ నిరుద్యోగులను నట్టేట ముంచారని మండిపడ్డారు. యువతకు 4 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు కానీ, వారి ఇంట్లో మాత్రం మూడు రాజకీయ పదవులు దక్కించుకున్నారని విమర్శించారు. ?మంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, రేపటి అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు రావాల్సిన ?12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు.





# మంత్రి శ్రీధర్‌బాబుతో నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్ భేటీ

'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'కు వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై చర్చ


హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6:

నీతి ఆయోగ్ సభ్యుడు డా. వీకే సారస్వత్ ఆదివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సిలికాన్ ఫోటోనిక్స్ రంగంలో ఉన్న అవకాశాలను తెలంగాణ అందిపుచ్చుకునేలా 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'కు దశలవారీ వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై ప్రధానంగా చర్చించారు. ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ భవిష్యత్ కార్యాచరణ, ఇండియా సెమీకండక్టర్ మిషన్--2.0తో 'తెలంగాణ సిలికాన్ ఫోటోనిక్స్ మిషన్'ను అనుసంధానించేందుకు గల అవకాశాలపై సమీక్షించారు. రాష్ట్రంలో పరిశోధన నుంచి వాణిజ్య స్థాయి తయారీ వరకు సమగ్ర సిలికాన్ ఫోటోనిక్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయడం, డిజైన్, పరిశోధన, తయారీ, ప్యాకేజింగ్, టెస్టింగ్, సరఫరా వ్యవస్థలను అనుసంధానించడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పరిశోధన ఫలితాలను వాణిజ్యపరమైన సాంకేతిక పరిష్కారాలు, ఉత్పత్తులుగా మలిచేలా పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాబోయే రోజుల్లో అధునాతన ఫోటోనిక్ ప్యాకేజింగ్, కో-ప్యాకేజ్డ్ ఆప్టిక్స్ లాంటి తదుపరి తరం సాంకేతికతల్లో తెలంగాణను కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. అందుకు అనుగుణంగా నిపుణులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలతో కలిసి సమగ్ర కార్యచరణ ప్రణాళికను రూపొందించడంపై ఇప్పటి నుంచే దృష్టి సారించామన్నారు. త్వరలో ఏర్పాటు చేయనున్న 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్'లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని డా. వీకే సారస్వత్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే అడ్వైజరీ కౌన్సిల్‌కు నేతృత్వం వహించాలని కూడా కోరారు. ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని డా.వీకే సారస్వత్ పేర్కొన్నారు. ఈ రంగాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు తనవంతు సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తానన్నారు. సమావేశంలో ఐటీఈఅండ్సీ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, ఫోటోనిక్స్ వ్యాలీ కార్పొరేషన్ సీఈవో ఏఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మృతి..

### తొమ్మిదిమందిని కాపాడిన అధికారులు..!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6



ఢిల్లీ యూనివర్సిటీ సమీపంలోని 'సత్య నికేతన్' ప్రాంతంలోని బాలుర పీజీ భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించారని, తొమ్మిది మందిని రక్షించామని పోలీసులు తెలిపారు. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉందని సౌత్‌వెస్ట్ అడిషనల్ డీసీపీ 1 అభిమన్యు పోస్వాల్ వెల్లడించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, తీవ్రంగా గాయపడిన వారికి జయప్రకాశ్ నారాయణ్ అపెక్స్ ట్రామా సెంటర్‌లో చికిత్స అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# కేసీఆర్ రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు.. సండ్ర ఫైర్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6

కేసీఆర్ రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కేసీఆర్ రాజీనామా చేయాలని హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ చేపట్టిన ధర్నాపై ఆయన నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ధర్నాకు వ్యతిరేకంగా సత్తుపల్లిలోని అన్నారుగూడెంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ 1000 రోజుల పాలన వైఫల్యాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారుఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్.. 1000 రోజుల పాలనలో ప్రజలకు చేసిందేమిటో ముందు సమాధానం చెప్పాలని సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. ?మహిళలకు నెలకు ?2,500, వృద్ధులకు ?4,000, దివ్యాంగులకు ?6,000 పింఛన్లు, ఆటో డ్రైవర్లకు ?12,000 సాయం, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఏమయ్యాయని నిలదీశారు. ?కేసీఆర్ పదేళ్ల సువర్ణ పాలనను తెలంగాణ ప్రజలు ఏనాడూ మర్చిపోలేరు. తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే మంత్రులు, ఎమ్మెల్యేలు ధర్నాల డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.?కేసీఆర్ రాజీనామాపై స్వయంగా సీఎం పిలుపునిచ్చినా సొంత పార్టీ శ్రేణుల నుంచే స్పందన కరువైందని సండ్ర ఎద్దేవా చేశారు. ?ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి.. ఆ తర్వాతే కేసీఆర్ గురించి మాట్లాడండి అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు.



# మహంకాళి జిల్లా బీజేపీ ఇంటెలెక్చువల్ సెల్ ఇన్‌చార్జ్ గా శ్రీరామ్ వెంకట్..

తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6 :

సమాజంలోని మేధావులు, విద్యావంతులు, నిపుణులు, యువత ఆలోచనలను ప్రజా సమస్యల పరిష్కారానికి అనుసంధానం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని మహంకాళి జిల్లా బీజేపీ ఇంటెలెక్చువల్ సెల్ నూతన ఇన్‌చార్జ్ శ్రీరామ్ వెంకట్ తెలిపారు. ఆయన నియామకంతో జిల్లా స్థాయిలో వివిధ రంగాల నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధానపరమైన చర్చలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు నాయకత్వంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతో పాటు, వైద్యులు, న్యాయవాదులు, ఇంజినీర్లు, విద్యావేత్తలు, ఐటీ నిపుణులు, పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, ఆర్థిక నిపుణులు, సామాజిక రంగ ప్రముఖులు, యువ ప్రొఫెషనల్స్ ను కలుపుకొని ముందుకు సాగనున్నట్లు శ్రీరామ్ వెంకట్ చెప్పారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, పాలసీ డైలాగ్స్, నిపుణుల చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మార్గదర్శకత్వం, బీజేపీ సీనియర్ నాయకులు డా. కె. లక్ష్మణ్ స్ఫూర్తి తనకు మరింత బాధ్యతతో పనిచేసేందుకు ప్రేరణనిస్తాయని శ్రీరామ్ వెంకట్ పేర్కొన్నారు. అలాగే మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్భరత్ గౌడ్ తనపై విశ్వాసం ఉంచి బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ "వికసిత్ భారత్" సంకల్పానికి అనుగుణంగా జ్ఞానం, సాంకేతికత, నిపుణుల అనుభవం, యువశక్తిని దేశాభివృద్ధితో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. చాణక్యుని వ్యూహచింతన నుంచి స్ఫూర్తి పొందుతూ ఆధునిక కాలానికి అనుగుణంగా డేటా, టెక్నాలజీ, నిపుణుల పరిజ్ఞానం, ప్రజల అనుభవాలను సమన్వయం చేస్తామని చెప్పారు. తార్నాకలో కొనసాగిస్తున్న ప్రజా, సామాజిక కార్యక్రమాలతో పాటు మహంకాళి జిల్లా స్థాయిలో ఇంటెలెక్చువల్ సెల్‌ను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ ఆఫీస్ సెక్రటరీ గజుల కిరణ్ కుమార్, మహంకాళి జిల్లా జనరల్ సెక్రటరీ మేకల సారంగపాణి తదితరులు శ్రీరామ్ వెంకట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "జ్ఞానం నుంచి ఆలోచన.. ఆలోచన నుంచి కార్యాచరణ.. కార్యాచరణ నుంచి అభివృద్ధి" అనే దిశగా పనిచేస్తానని శ్రీరామ్ వెంకట్ స్పష్టం చేశారు.




# ఏపీలో రాబోయే 3 గంటల్లో ఈ జిల్లాల్లో పిడుగులతో భారీవర్షాలు

ఏపీలోని ఏడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

మరో 3 గంటల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాల హెచ్చరిక

గంటకు 50 నుంచి 60 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు

ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచన



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6

ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారనుంది. రాబోయే మూడు గంటల్లో ఏడు జిల్లాల్లో తీవ్రమైన ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. ఈ మేరకు అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు 'రెడ్ అలర్ట్' ప్రకటించింది.ఈ సమయంలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తన ప్రకటనలో పేర్కొంది. వర్ష తీవ్రత, పిడుగుపాటు ప్రమాదం అధికంగా ఉండటంతో ఇంతకుముందు జారీ చేసిన ఆరెంజ్ అలర్ట్‌ను తాజాగా రెడ్ అలర్ట్‌గా సవరించినట్లు వెల్లడించింది. వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఆకస్మిక మార్పుల దృష్ట్యా ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించింది.ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు, వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు కోరారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు చెట్లు, విద్యుత్ స్తంభాల కింద, శిథిల భవనాల్లో ఆశ్రయం పొందవద్దని హెచ్చరించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# దమ్ముంటే డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలి : మాజీ మంత్రి రోజా డిమాండ్

అమరావతి : ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6

వైసీపీ మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఏపీలో కూటమి అవినీతి పాలనపై విరుచుకుపడ్డారు. తిరుపతిలో జరిగిన వైసీపీ పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై దమ్ముంటే సీబీఐతో విచారణ జరిపించాలని చంద్రబాబుకు డిమాండ్ చేశారు. డీఎస్సీ 2025 పరీక్షలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని, స్పోర్ట్స్ కోటాలో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని ఆమె ఆరోపించారు.డీఎస్సీ, టెట్ పరీక్షల రాయకుండానే నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగం ఇచ్చారని విమర్శించారు. టీచర్స్ పోస్టులను డబ్బులకు అమ్ముకున్న నీచ సంస్కృతి చంద్రబాబు, లోకేష్‌కు దక్కిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి డీఎస్సీ అవినీతిపై విచారణ జరిపించాలని కోరారు.వైఎస్సార్, జగన్ పాలనలోనే వెలిగొండ ప్రాజెక్ట్ 85 శాతం పూర్తికగా చంద్రబాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు, కరువు కవల పిల్లలని వైఎస్సార్ ఆనాడే చెప్పాడని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా వైసీపీ బలమైన పునాది వేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన గుర్‌ప్రీత్ సింగ్ సెఖోన్..

# ఆప్‌లో చేరిక

చండీగఢ్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6

గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన గుర్‌ప్రీత్ సింగ్ సెఖోన్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో చేరారు. ఫిరోజ్‌పూర్ జిల్లాలోని జిరాలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సీఎం భగవంత్ మాన్ సింగ్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. (+బతీజూతీవవ్ ాఱఅస్త్రష్ట ాౌవఎష్ట్రశీఅ జీశీఱఅం౼ాా్రా) జిరా స్థానం నుంచి గుర్‌ప్రీత్ సింగ్ సెఖోన్ పోటీ చేయవచ్చని తెలుస్తున్నది. పది రోజుల కిందట ఇక్కడ తన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. త్వరలోనే ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే గుర్ ప్రీత్ సింగ్ సెఖోన్ ఆప్‌లోకి చేరడంపై జిరా సిట్టింగ్ ఎమ్మెల్యే నరేష్ కటారియా వర్గం అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.కాగా, 2016 నవంబర్‌లో పంజాబ్‌లోని నాభా జైలు నుంచి తప్పించుకున్నప్పుడు గుర్‌ప్రీత్ సింగ్ సెఖోన్ తొలిసారి వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత మూడు నెలలకు, 2017లో మోగాలో ఆయనను అరెస్ట్ చేశారు. జైలు నుంచి తప్పించుకున్న ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్నప్పటికీ, పంజాబ్- హర్యానా హైకోర్టు ఆదేశాల మేరకు ఆయన విడుదలయ్యారు.ఆ తర్వాత గుర్‌ప్రీత్ సింగ్ సెఖోన్, స్థానిక సంస్థల రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు.కొన్ని నెలల కిందట పంజాబ్‌లో జరిగిన జిల్లా పరిషత్, బ్లాక్ సమితి ఎన్నికలలో తన ఇద్దరు బంధువులను స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దింపారు. షిరోమణి అకాలీ దళ్ మద్దతుతో బాజిద్‌పూర్, ఫెరోజ్‌షా నియోజకవర్గాల నుంచి వారు విజయం సాధించారు. గతంలో అకాలీ దళ్‌కు కంచుకోటగా ఉన్న జిరా అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ తరుపున గుర్‌ప్రీత్ సింగ్ సెఖోన్ పోటీ చేయవచ్చని తెలుస్తున్నది.



# నర్సు హత్యపై సీఎం సీరియస్..

### ఫాస్ట్‌ట్రాక్ కోర్టుతో సత్వర న్యాయం అందించాలని ఆదేశం..!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 6



హైదరాబాద్ శివారు తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేసే నర్సు హత్యాచారానికి గురైన ఘటనను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్రంగా మేజిస్ట్రీరియల్ విచారణ జరిపించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, బాధితురాలు ఉంటున్న వసతి ప్రదేశంలో భద్రతా ఏర్పాట్లు, సంబంధిత సంస్థ నిర్వహణలో ఏవైనా నిర్లక్ష్యాలు ఉన్నాయా? మహిళా ఉద్యోగుల భద్రత విషయంలో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యాయా? అనే అంశాలన్నింటినీ విచారణలో పరిశీలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.